neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 18 సోమవారం, మే 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-

## 34 నుంచి 38కి పెంచేందుకు రాష్ట్రపతి ఆమోదం



## బూరుగుపూడిలో టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట నీలగిరి వార్తకినాడ జిల్లాకిర్లంపూడి, మే 17:**

టీడీపీ సభ్యత్వ బీమా పథకం కింద బూరుగుపూడికి చెందిన కార్యకర్త ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబానికి వేణు చాముండేశ్వరి కి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుడు వేణుం చాముండేశ్వరికి రూ.5 లక్షల చెక్కును జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అందజేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం సమన్వయంతో ఈ సహాయం అందించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "టీడీపీకి కార్యకర్తే ప్రాణం. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. సభ్యత్వ బీమా పథకం ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోంది. ఇది డబ్బు మాత్రమే కాదు, టీడీపీ కుటుంబ బంధానికి నిదర్శనం" అన్నారు.ఈకార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, తూము కుమార్, గుడాల రాంబాబు, పాఠం శెట్టి విశ్వనాథం, పాఠం శెట్టి మీసాల నాగేశ్వరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలుకుల చిన్నోడు, ఫిషరీస్ చైర్మన్ మురా సత్తిబాబు, కుంచే శ్రీనివాస్, పాఠం శెట్టి కొండరాజులు, సోము పుచ్చయ్య, మంచం బాబ్జి, పాఠం శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ

### మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి



**న్యూ ఢిల్లీ మే 17,నీలగిరి వార్త**

నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ఈ అంశంపై రాహుల్ మరోసారి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మోదీ మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు. గతంలో కూడా పేపర్ లీకైన తర్వాత కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రాహుల్ ప్రశ్నించారు. "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ జరిగింది. ఒక కమిటీ ఏర్పడింది.

## సామజీక సేవలో మేటి ప్రసాద్స్ ఫౌండేషన్ : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నీలగిరి వార్త మే 17 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదివారం నాడు ఎస్ ఆర్ ఎస్టేట్స్ కమిటీ హాల్ లొ 16వ ఉచిత మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ,, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి అడ్మిట్ , రక్త పరీక్షలు,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ సేవ చేసేవారు ఇంట్లో కూర్చుని మాట్లాడటం కాదు ప్రజల లోకి వచ్చి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒకచక్కటి ఉదాహరణ అని వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, మరియు స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళారి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుమూర్తి, శ్రీ రామ చంద్ర మూర్తి, సత్యనారాయణ, సాంబయ్య, నాని తదితర సభ్యులు పాల్గొన్నారు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 312 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తెద్దాం

### ప్రపంచ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే సందర్భముగా.

### పలుస.శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు, సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా

**నీలగిరి వార్త మే 17.వనపర్తి జిల్లా ప్రతినిధి.**

వనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే సాయంత్రం 6 గంటల కు జరిగింది. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస.శంకర్ గౌడ్ పాల్గొన్ని మాట్లాడారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తెద్దాం. వారిని ధ్యైర్యాన్ని కోల్పోనీయవద్దు. వారికి తొడుగా సమాజం నీలబదుద్దాం అన్నారు AIDS అనేది ఇప్పుడు నియంత్రించగలిగే ఒక ఆరోగ్య పరిస్థితి . బీపీ, చక్కెర వ్యాధి లాగా ఎయిడ్స్ కుడా ఒక ధీర్ఘ కాల వ్యాధి సరైన మందులు, ART చికిత్సతో మీరు కూడా సాధారణ జీవితం గడపవచ్చు. క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించండీ. వ్యాధి వచ్చిందని మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవద్దు. మీరు కుటుంబానికి, సమాజానికి ఎంతో విలువైనవారు. మీ ప్రేమ, మీ నైపుణ్యం, మీ కలలు అన్నీ ముఖ్యమైనవే. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ బాధ్యత. పోషకాహారం తీసుకోండి, మందులు వేళకు వేసుకోండి, పరిశుభ్రంగా ఉండండి. మీ నుండి ఇతరులకు వ్యాపించకుండా డాక్టర్ సూచించిన జాగ్రత్తలు తప్పక పాటించండి బాధను గుండెల్లో దాచుకోవద్దు. నమ్మకమైన వ్యక్తులతో, కౌన్సెలర్లతో మాట్లాడండి. మాట పంచుకుంటే భారం తగ్గుతుంది. మీకు నచ్చిన పని చేయండి, చిన్న చిన్న ఆనందాలను ఆస్వాదించండి. వైద్య శాస్త్రం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ఆశను వదలకండి. ప్రతి ఒకరు కుడా ఎయిడ్స్ రోగులను భాదతో చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకు రావటం ప్రపంచ క్యాండిల్ లైట్ డే లక్ష్యం.కావున్న ఎయిడ్స్ రోగులను గౌరవిద్దాం. ఈ వ్యాధి



తాకడం వల్ల, కలిసి తినడం వల్ల, దగ్గడం వల్ల రాదు. అపోహలు వీడండి. వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమతో, దయతో మెలగడం మనందరి బాధ్యత.అన్నారు. ఈ ప్రోగ్రామ్ లోప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు 43వ ప్రవతుల ర్యాలీ ప్రదర్శన ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డాక్టర్ వంశీకృష్ణ గారు సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు పలుస.శంకర్ గౌడ్, సి ఎస్ ఓ రవి రవీందర్ రెడ్డి, డాక్టర్. బండారు శ్రీనివాస్, హోప్ ఎన్ జీవో శేఖర్, శివకుమార్, గుర్నాథ్ గౌడ్, శ్రీమతి శివాని, భాగ్య. పద్మ మరియు ట్రాన్స్ జెండర్స్ తేజస్విని, సంయుక్త, భాస్కర్ వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షులుగా గెలిపించగలరు

### ఆర్యవైశ్య నాయకులు వెంపటి పురుషోత్తం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అద్యక్షులు గా తనను గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంపటి పురుషోత్తం అన్నారు. ఆదివారం పట్టణ అద్యక్ష పదవికి నామినేషన్ వేసిన తరువాత ఆయన మాట్లాడుతూ తాను గతంలో 30 సంవత్సరాల క్రితం పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా 16 సంవత్సరాల పాటు పనిచేసిన అనుభవం తనకు వుందని అన్నారు. తాను అయ్యప్ప స్వామి ఆలయంలో వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసి ఆలయ అభివృద్ధి కోసం పనిచేశానని, ప్రస్తుతం సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి గా సేవలు అందిస్తున్నానని చెప్పారు. కాబట్టి ఆర్యవైశ్యులు తనకు పట్టణ అధ్యక్షులు గా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, వెంపటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు




# రాజకీయ నాయకుల అకౌంట్లో కోట్లు..

### గ్రైనేట్ వ్యాపారాలు..

### రియల్ ఎస్టేట్ వ్యాపారం..

### ఇండస్ట్రీలు ,బిజినెస్ లు.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

రాజకీయ నాయకులు సంపద చాలా ఎక్కువగా ఉంటుంది,ఎంపీ జీతం వారి ఆదాయంలో చాలా చిన్న భాగం మాత్రమే రాజకీయ నాయకులు భారతదేశంలో అనేక ప్రత్యక్ష మరియు పరోక్ష వనరుల ద్వారా అపారమైన సంపదను కూడా పెడతారు. జీతాలు ఎంపీ లోక్ సభ, మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యుడు జీతం నెలకు 1,24,000, నియోజకవర్గం ఖర్చులు 87,000 కార్యాలయం ఖర్చులు 75000 ప్రతిరోజు ఖర్చులు 2000 చొప్పున ఉంటుంది మొత్తము సుమారు మూడు లక్షల వరకు ప్రభుత్వం ఖర్చుల నిమిత్తం ఇస్తుంది వార్షిక ప్యాకేజీ 30 లక్షలు ఇవే కాక కమిషన్లు కాంట్రాక్టర్ల, దగ్గర నుండి అక్రమ ఆదాయంలో అతిపెద్ద వనరులుగా ఉంటుంది ప్రభుత్వ టెండర్లు, మరియు కాంట్రాక్టర్లపై కమిషన్లు వస్తాయి. ప్రాజెక్టుల్లో కమిషన్లు, రోడ్లు , భవనాలు, అభివృద్ధి నిధుల నుండి వాటా, తమ అనుచరులకు పంపిస్తారు ఇసుక తవ్వకాలు వంటి ప్రజా పంపిణీలో కొద్ది శాతం కమిషన్ ఇస్తారు. వ్యక్తిగత ఖర్చులు తగ్గించి పొదుపును పెంచుకుంటారు ఎంపీకి ఇవ్వవలసిన ప్రభుత్వము నుండి వచ్చే బెనిఫిట్స్ ఉచిత బంగ్లా, ఉచిత విద్యుత్ ,నీరు , ఫోన్ ఉచిత ప్రయాణం, సౌకర్యాలు విమానము, రైలు, టాక్సీ, ఖర్చులు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. పదవి విరమణ తర్వాత కూడా పెన్షన్ వస్తుంది. చాలామంది రాజకీయ నాయకులు పేరుతో లేక వారి కుటుంబ సభ్యుల పేరుతో వ్యాపారాలు ఉంటాయి రియల్ ఎస్టేట్, భూములు, బ్యాంకు లు, విద్యాసంస్థలు ,కాలేజీలు, పాఠశాలలు ,హాస్పిటల్ లు, హోటల్లో, గనులు ,ఇసుక మద్యం ఇవన్నీ కూడా పార్ట్నర్షిప్ లు ఉంటాయి. లేక సొంతంగా పెట్టుకుంటారు అందరూ రాజకీయ నాయకులు



అవినీతిపరులు కారు.. చాలామంది నాయకులు సాధారణ జీవితం గడుపుతున్నారు నిజాయితీగా పని చేస్తున్నారు. కానీ వ్యవస్థ లోపాల వల్ల అధికార దుర్వినియోగం ద్వారా ప్రజాధనం దోచుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి..

# భట్రాజు కులం ఫెడరేషన్ చైర్మేన్ బాలరాజు ను కలిసిన సిద్దిపేట జిల్లా భట్రాజు సంఘం ప్రతినిధులు..





**నీలగిరి వార్త , హైదరాబాద్ : ప్రతినిధి.**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ ఫెడరేషన్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ల జాబితాలో భట్రాజు సంఘ ఫెడరేషన్ చైర్మన్‌గా చక్రహరి బాల రాజు నియమితులవడం తమ కులస్తులకు లభించిన అరుదైన గౌరవమని సిద్దిపేట జిల్లా భట్రాజ సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతికంఠం రంగరాజు, అధ్యక్షులు గౌర్రాజు అశోక్ రాజు, ప్రధాన కార్యదర్శి నన్నపురాజు శ్రీనివాసు రాజు పేర్కొన్నారు. ఆదివారం భాగ్యనగరంలో గల ఆయన నివాసంలో ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లాల సంఘాలు అభివృద్ధి చెందాలని వెనుక బడిన కులాలలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకురాలని చైర్మన్‌గా నియమితులైన చక్రహరి బాలరాజును కలిసి శాలువాతో సన్మానించి అభినం దనలు తెలిపారు. మీరు మన కుల ఫెడరేషన్ చైర్మన్‌గా నియామకం కావడం శుభ పరిణామమని యావత్ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘ సభ్యులను సమన్వయం చేసుకుంటూ బిసి లకు రాజ్యాధికారం వచ్చేలా మనం యాచించే స్థితి నుంచి శాసించే స్థితికి రావాలని, ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని, మనం ఒక ఎజెండాను రూపకల్పన చేయాలని కోశాధికారి సింగభట్టు రామ రాజు తెలిపారు. ఫెడరేషన్ అనేది ఒక సహాయక సంక్షేమ వ్యవస్థ కాబట్టి బిసి లందరికి సమన్యాయం జరగాలని చక్రహరి యతిరాజు తెలిపారు. అభివృద్ధి అనేది అక్షరాలకే పరిమితి కాకుండా పేదవాడికి రక్షణగా ఉండాలని హస్తం పేదలకు అభయహస్తం కావాలని గౌరవ సలహదారులు వ్యాసభట్టు. దయానంద రాజు ప్రకటనలో తెలిపారు. తమ భట్రాజు కులానికి గొప్ప గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్‌లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా భట్రాజు సంఘం సలహాదారులు ఎర్రమరాజు సాయికృష్ణ, హుస్నాబాద్ నియోజకవర్గం ఉపాధ్యాక్షులు ఎర్రమరాజు కృష్ణంరాజు, సిద్దిపేట ఉపాధ్యాక్షులు వ్యాసభట్టు రవిరాజు, జిల్లా ప్రతినిధులు వారిని కలిసి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా, మే 17 నీలగిరి వార్త**

జనగామ జిల్లా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తేమ శాతం, తూకం విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ సంచులు, తాగునీరు, నీడ, తార్పాలిన్లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



# మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

## కొమ్ము.చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వనపర్తి

**నీలగిరి వార్త . మే 17.వనపర్తి జిల్లా ప్రతినిధి.**

వనపర్తి జిల్లా వ్యాప్తంగా మాదిగ సమాజం ఎన్నో ఏళ్ల పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి, యువత సద్వినియోగం చేసుకొని విద్య, ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి రంగాలలో ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము.చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఉ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము. చెన్నకేశవులు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, నాయకులు రాజానగరం రాజేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించారు. ఇంకా గ్రామ కమిటీలు, జెండా దిమ్మలు లేని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలపల్లి మన్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ, చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ, పెద్దమందడి మండల కన్వీనర్ వెంకట్ రాములు మాదిగ, ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ లో టీడీపీ పార్టీ అభివృద్ధి కి సహకరించండి

**ఖమ్మం బ్యూరోనీలగిరి వార్త మే 17**



తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం లో తెలుగు దేశం పార్టీ చేరడం వలన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు కృషిచేస్తుంది. ఉమ్మడి రాష్ట్రం లో చంద్రబాబు తెచ్చిన అనేక ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి జరిగి, ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగినా, గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ లో నీటి పారుదల ప్రాజెక్టుల తో పాటు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం లో ఇప్పటి కాంగ్రెస్, అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. తెలుగు దేశం పార్టీ కేంద్ర ప్రభుత్వం లో వాటాదారు కనుక తెలంగాణ లో ఇక అభివృద్ధి జరిగే విధముగా ప్రతి తెలుగు దేశం కార్యకర్త కృషి చేయాలని, అలాగే మెధావులను, కవులు, కళాకారులను, సామాజిక అభివృద్ధి కాముకులను మరియు గతం లో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పార్టీ వదిలి వెళ్ళిన వారు తిరిగి తెలుగుదేశం పార్టీ లో చేరాలని కోరుతున్నాము.

# గంగలో మునిగితే అవినీతిపరులు నీతిపరులవుతారా?

- అక్రమాలకు అండగా చైర్మన్ పదవులా?
- నకిలీ విత్తనాల ఆరోపణలు ఎదుర్కొన్న వారికే పదవులా?
- సింగిల్ విండోలను కమిషన్ కేంద్రాలుగా మార్చారని బీఆర్ఎస్ విమర్శ?
- అవినీతి ఆరోపణలున్న వారికే చైర్మన్ పదవులు!
- సొసైటీ ఆస్తులు నిర్వీర్యం చేశారన్న బీఆర్ఎస్ ఆరోపణలు
- మార్కెట్లలో రైతులకు అన్యాయం జరుగుతోందని విమర్శలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే పదవుల పంపిణీ
- రైతులు, యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం
- సుల్తానాబాద్‌లో బీఆర్ఎస్ నేతల ఘాటు విమర్శలు?

**సుల్తానాబాద్, మే-17 నీలగిరి వార్త**

రైతులను నట్టేట ముంచుతూ అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు సింగిల్ విండో చైర్మన్ పదవులు ఇవ్వడం సిగ్గుచేటని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అనుమాల బాపూరావు లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నాలుగు వందల ఇరవై హామీలను తుంగలో తొక్కి పాలన కొనసాగిస్తున్నారని, ఆ పాలనలో ఆరు గ్యారంటీ ల అమలు మరిచిపోయారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు ఏ సమస్య లేదని అన్ని అనుకూలంగా ఉన్నాయని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులను నట్టేట ముంచుతున్నారని యూరియా కు సైతం చెప్పులు లైన్ లో పెట్టి క్యూ కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వీటికి తోడు రైతులు పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడు ను సైతం కామన్ రకంగా చిత్రించి రైతులను దగా చేస్తున్నారని తెలిపారు. సుల్తానాబాద్ సహకార సంఘంలో అనేక అక్రమాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేదని రెండు వేల ఇరవై సంవత్సరంలో ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రూర్బన్ నిధులు ఎనభై లక్షల రూపాయలతో నిర్మించిన గోదాములో అప్పుడు బి ఆర్ ఎస్ లో ఉన్న చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అవినీతికి పాల్పడ్డాడని ఊటూరు కు చెందిన మనో అగ్రి అనే సంస్థతో గోదాం లో నకిలీ విత్తనాలు తయారు చేసి రైతులకు విక్రయించాలని స్వయంగా ప్రస్తుత ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి ఆరోపించారని పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని అన్న ఎమ్మెల్యే విజయ రమణారావు కాదా అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కు అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కాపాడుతున్నాడని అందరూ భాగస్వాము లని ఆరోపించారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడని మే పని చేశాడు తప్ప రైతులకు చేసింది శూన్యమని తెలిపారు. ఎనభై లక్షలతో గోదాం నిర్మించి ఎనిమిది సెటర్లు ఏర్పాటు చేశారని ప్రస్తుతం అవి ఖాళీగా ఉన్నాయని విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్లు సైతం వృధాగా పడుతున్నాయని నలభై వీటన్నింటిలో కమిషన్లు పొందడానికి నిర్మాణాలు చేపట్టాడని ఏ ఒక్కటి ప్రగతి సాధించలేదని పేర్కొన్నారు. తమ సొసైటీ నెంబర్ వన్ అని అవార్డులు తీసుకున్న చైర్మన్ కనీసం ఉద్యోగులకు జీతాలు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు. పవిత్ర గంగలో మునిగినంత మాత్రాన గొర్రె గంగిగోవు కాదని బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చినంత మాత్రాన అవినీతిపరులు నీతి పరులు ఎలా అవుతారని అన్నారు. అలాగే సుల్తానాబాద్ లో కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తి అన్ని పనులు నాసిరకం గానే చేస్తూ ఉన్నారని తెలంగాణ చౌరస్తా నుండి రోడ్డు వెడల్పులో నిరుపేదలకు చెందిన ఐబి పునరావాస షటర్లు తొలగించి వెనుకకు సైజును తగ్గించి నిర్మాణం చేపట్టారని కాలేజీ కాంప్లెక్స్ ను తొలగిస్తాము అభివృద్ధికి అడ్డు రావద్దని స్వయంగా చెప్పిన ఎమ్మెల్యే కాంప్లెక్స్ ను ఎందుకు తొలగించలేదని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో నిర్మాణం చేపట్టిన మూల వరపు వద్ద షెటర్లు తొలగిస్తామని కోర్టు ముందు చౌరస్తా చేస్తామని అన్న నాయకులు ప్రస్తుతం అతి ప్రమాదకరంగా మారిన ఆ షెటర్లు కేవలం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి అని తొలగించడం లేదా అన్నారు. నిరుపేదలు నివసించే ఇండ్లను సైతం కూల్చివేశాం ముఖ్యదున్నర సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని గతంలో కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ధ్రువీకన పంట రైతులు మార్కెట్లోకి తీసుకువస్తే పైరవీ చేసుకున్న కాంగ్రెస్ కార్యకర్తల వద్దు జోకుతాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఏ గ్రేడ్ రకాన్ని తీసుకువచ్చిన కామన్ గా కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూర శ్యామ్, తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అనుమల బాబురావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాల్లో నామినేటెడ్ పోస్టుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి కోడూరు సమ్మయ్య

**శంకరపట్నం మే 17,నీలగిరి వార్త :**




కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ మహాసేన తెలంగాణ స్టేట్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు సమ్మయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్, డైరెక్టర్ పదవులను గతంలో రైతులే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం అమలులో ఉండేదని తెలిపారు. రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ సాగిన ఆ విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి నామినేటెడ్ పోస్టుల విధానానికి శ్రీకారం చుట్టడం పూర్తిగా రైతు వ్యతిరేక చర్య అని తీవ్రంగా విమర్శించారు. సహకార సంఘాలు రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకంగా పనిచేస్తాయని, అలాంటి సంస్థల్లో రైతుల ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండటం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ద్వారా ప్రతినిధులను ఎన్నుకోవడం వల్ల రైతుల సమస్యలు, అవసరాలు నేరుగా పాలక మండళ్ల దృష్టికి వెళ్లే అవకాశముంటుందని చెప్పారు. అయితే నామినేటెడ్ పోస్టుల విధానం అమలులోకి వస్తే అధికార పార్టీలకు అనుకూలంగా వ్యక్తులను నియమించే పరిస్థితి ఏర్పడి, రైతుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఈ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. నామినేటెడ్ విధానం వల్ల సహకార సంఘాల్లో పారదర్శకత తగ్గిపోవడంతో పాటు అవినీతి, రాజకీయ జోక్యం పెరిగే అవకాశం ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం వారి ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, పాత ఎన్నికల విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతుల అభిప్రాయాలను గౌరవించి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో రైతులే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# పేద విద్యార్థుల చదువులకు 'వెంకటపతి ట్రస్ట్' బాసట

**గ్రంథాలయానికి ఇంటర్మీడియట్ పుస్తకాల పంపిణీ**

**దాత సిరిపోతు వెంకటపతిని అభినందించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్**

దేవరకొండ నీలగిరి వార్త



ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయానికి ఇంటర్మీడియట్ వివిధ గ్రూపులకు సంబంధించిన విద్యా పుస్తకాలను అందజేశారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సిరిపోతు వెంకటపతి చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ స్వీకరించారు. ?ఈ సందర్భంగా డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ.. సమాజంలో సేవా తత్పరత కలిగిన మహోన్నతమైన వ్యక్తి వెంకటపతి అని కొనియాడారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పుస్తకాలు అందించడమే కాకుండా, తన కుమారుడి జ్ఞాపకార్థం గ్రంథాలయంలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన వసతిని కూడా కల్పించడం ఆయన ఉదారతకు నిదర్శనమన్నారు. నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని, ఈ ట్రస్ట్ సేవలు నల్లగొండ జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.

**ముఖ్య విశేషాలు:**

?రూ. 10 లక్షలతో గ్రంథాలయ ఆధునికీకరణ: టౌన్ హాల్‌లోని జిల్లా గ్రంథాలయాన్ని 10 లక్షల రూపాయల వ్యయంతో అద్భుతంగా నిర్మించేందుకు మంత్రి వెంకట్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ?ఉద్యోగ అభ్యర్థులకు దిక్సూచి: గ్రంథాలయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, వివిధ పోటీ పరీక్షలు, గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు దిక్సూచిలా మారుతున్నాయని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా దాత వెంకటపతి.. గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కామ్రేడ్ తడకమల్ల నాగమల్లు సంతాప సభ

**కామ్రేడ్ నాగమల్లు జీవితం ఆదర్శప్రాయం ఆయన అడుగుజాడల్లో నేటి యువత పోరాటం చేయాల్సిన అవసరం ఉంది**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్**

మద్దిరాల నీలగిరి వార్త మే 18




సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లక్ష్మాపురంలో కామ్రేడ్ తడకమల్ల నాగమల్లు సంతాప సభ జరిగినది ఈ కార్యక్రమం గంటా నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారు ఈ సందర్భంగా ఎం డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ నాగమల్లు జీవితంలో అనేక ఆటుపోటులు పోలీస్ కేసులు నిర్బంధాలను ఎదుర్కొంటూ విప్లవ ఉద్యమంలో తన కర్తవ్యాన్ని పెంచడంలో ముందున్నాడని ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు దుబ్బాక సంజీవరెడ్డి వారసుడిగా ఈ తుంగతుర్తి ప్రాంతంలో కొనసాగాడని అరుణోదయ సాంస్కృతిక ఉద్యమంలో అనేక రచనలు చేస్తూ పాటలు పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఎంతో కృషి చేశాడని కొనియాడారు ఈ వ్యవస్థ యొక్క స్వరూప స్వభావాలను అర్థం చేసుకొని దీనిని సమూలంగా మార్చడానికి విప్లవ రాజకీయాలే సరైనవని వాటి బాటలో కొనసాగాడని అన్నారు నాగమల్లు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు జిల్లా పార్టీ కమిటీ సభ్యులు అలుగుబెల్లి వెంకటరెడ్డి పోలె బోయిన కిరణ్ కుమార్ అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు ఎర్ర ఉమేష్ గండు నగేష్ సామ నర్సిరెడ్డి దాసరి శ్రీనివాస్ పిడిఎఫ్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ సర్పంచ్ రవీందర్ మాజీ సర్పంచ్ సుధాకర్ మల్లెపాక వెంకన్న కళాకారుడు సందీప్ సందీప్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యం : బెలిదే శ్రీనివాసులు

నీలగిరి వార్త, సూర్యాపేట:

పట్టణ ఆర్యవైశ్యులందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెలిదే శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో నిర్వహించిన పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షునిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద ఆర్యవైశ్య కుటుంబాల కోసం ప్రత్యేకంగా కర్మకాండ భవనం నిర్మాణం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులందరూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రవణ్ కుమార్, ఉప్పల సత్యనారాయణ, సుమన్ వెంకన్న, బొల్లం సురేష్, చల్లా సత్యనారాయణ, భోనగిరి కృష్ణ, నూనె సత్యనారాయణ, కందిబండ చంద్రశేఖర్, మొర్రిశెట్టి కోటేశ్వరరావు, సోమ ప్రవీణ్, , గుండ శరత్ కుమార్,రాచకొండ శ్రీనివాస్, బొల్లం సురేష్, బెలిదే వెంకటేశ్వర్లు, బెలిదే అంజయ్య, లక్ష్మయ్య, వేంశెట్టి మధు, కర్నాటి సురేందర్, పైడి మర్రి కేశవులు, పాలవరపు నరసింహారావు, చందా రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# చామకూరి శ్రీనివాస్ మంజుల పెళ్లిరోజు వేడుకలు

మద్దిరాల నీలగిరి వార్త మే 18

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల గ్రామం లో పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది మద్దిరాల గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చామకూరి శ్రీనివాస్ మంజుల పెళ్లిరోజు వేడుకలు కార్యకర్తల ఆధ్వర్యంలోఅట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏల్లుఅశోక్ రెడ్డి పి ఏ సి ఎస్ డైరెక్టర్ మట్టిపల్లి లింగయ్య ఎలిపెద్ది మల్లారెడ్డి మద్దిరాల కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు మట్టిపల్లి మల్లయ్య దండంపల్లి ఉమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గజ్జి యాగయ్య నాగెల్లి నాగరాజు పాక సురేష్ కొమ్ము లింగయ్య రాంపాక రామలింగం బత్తుల యశోబు ఉపేందర్ దావీదు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు జిక్కి కోటేష్ మేడుదుల యాక స్వామి బొందే కోల సత్తయ్య ఉయ్యాల వీరయ్య ఉయ్యాల హుస్సేన్ బొందేకోల విజయ్ చంటి రాజు భాస్కర్ యాకూబ్ అబ్రహం దేవయ్య రాంపాక రవి చరణ్ వెంకన్న అనిల్ సృష్టి మల్లయ్య ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అధ్యక్ష పదవికి నామినేషన్లు వేసిన ఆర్యవైశ్యులు

నీలగిరి వార్త, సూర్యాపేట:



ధనం లేక పోయిన సేవా గుణం కలిగిన వ్యక్తినని కలకోట లక్ష్మయ్య అన్నారు. ఆదివారం నాడు ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష పదవికి కలకోట లక్ష్మయ్య నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట లో గత ఐదు సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, పట్టణ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా వుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, మీలా వంశి, వంగవేటి రామారావు, తల్లాడ సోమయ్య, గజ్జి రవిందర్ , లకుమారపు పద్మజ, కలకోట అనిత, తెడ్ల పల్లవి తదితరులు పాల్గొన్నారునామినేషన్ వేసిన వుప్పలంచు కృష్ణఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ అధ్యక్షునిగా నామినేషన్ పత్రాలు సమర్పించిన వుప్పలంచు కృష్ణ మాట్లాడుతూ ఆర్య వైశ్య వ్యాపారుల కష్టాలు తెలిసిన వాడినని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కొండా శ్రీనివాసరావు నమిలిపురి నరేందర్, చిత్తలూరి శ్రీధర్, సాతునూరి భిక్షం, గోరంట్ల సంపత్, కోటగిరి శ్రీనివాస్, నరసింహారావు, మురికి రాములు పాల్గొన్నారు

# ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) సంస్కృతిక కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త

మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు అనే కార్యక్రమం చివరి రోజు ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలతో ముగిసింది. ఈ కార్యక్రమంలో నృత్య పోటీలు పాటల పోటీలు మిమిక్రీ వంటి హోటల్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు అలాగే ఇంటర్నేషనల్ లెవల్లో హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ లో ఇంటర్నేషనల్ లెవెల్ లో పాల్గొన్న ఇస్లావత్ సంధ్య విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ విద్యా వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకున్నామని ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య చాలా చక్కగా అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తెలుగు మరియు సాంస్కృతిక విభాగ అధిపతి జి కోటయ్య, అకాడమీ కోఆర్డినేటర్ సి.లింగమయ్య కంట్రోలర్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. ప్రభాకర్, ఎ.శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష ఎన్నికల బరిలో రాచకొండ శ్రీనివాస్

**పనిచేసే వారికి పట్టం కట్టాలి**

నీలగిరి వార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులు పనిచేసే వారికి పట్టం కట్టాలని రాచకొండ శ్రీనివాస్ అన్నారు. పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలకు రాచకొండ శ్రీనివాస్ ఆదివారం నాడు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని వ్యాపార వర్గాలు తనకు మద్దతు ఇవ్వాలని తెలిపారు.. ఆర్యవైశ్యులకు ఏసమస్య వున్నా, తాను అండగా ఉంటానని తెలిపారు. కులంలోని పేదింటి ఆడబిడ్డల వివాహానికి దాతల సహకారంతో పుస్తె మెట్టెలు అందజేస్తానని చెప్పారు. కర్మకాండ భవనానికి స్థల సేకరణ చేసి నిర్మాణం చేయడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, తెరటపల్లి సతీష్, పాలవరపు నర్సింహ పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్దే నాలక్ష్యం గ్రామసర్పంచ్ చల్ల గురవయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 17

మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామం లో ఫ్లైఓవర్ నుండి రాయినిగూడెం వయా పోలేని గూడెం వెళ్లే దారి ఇరుకుగా ఇబ్బంది కరంగాఉండటంతో గ్రామప్రజల ఇబ్బందులు చూడలేక గ్రామసర్పంచ్ చల్ల గురవయ్య, వారి సొంత ఖర్చులతో ముత్యాలమ్మ కట్ట ను బాగు చేయించి ప్రత్యేమాన్య బై పాస్ రోడ్డును ఏర్పాటు చేశారు. ఇకపై భారీ వాహనాలు ఊళ్ళో నుండి వెళ్లకుండా చర్యలు తీసుకుంటా అని అన్నారు. వాహన దారులు ఇట్టి విషయాన్నీ గమనించి సహకరించాలి అని కోరారు. పదవి లేనప్పుడు కూడా సుమారుగా 500 ట్రిప్పుల మట్టి గ్రామం లోని పొలాలలోకి వెళ్లే డొంకలకి సొంత ఖర్చులతో మట్టి తొలనని, అదే విధంగా ఇప్పుడు కూడా సొంత ఖర్చులతో తాత్కాలిక రోడ్డు చేయించానని అన్నారు,నిశ్వార్ధంగా పనిచేయడం వాళ్లనే గ్రామ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించారు అని, వారి ఋణం తీర్చుకోవటానికి రెట్టింపు ఉత్సహంతో పనిచేస్తానని, గ్రామ అభివృద్దే నా లక్ష్యం అని అన్నారు.ఈకార్యక్రమంలో వార్డ్ మెంబెర్ కుమ్మరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు మేలు

**111 మంది లబ్ధిదారులకు 28 లక్షల 20 రెండు వేల రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ చేసిన.**

**డాక్టర్ జిల్లెల.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు**

నీలగిరి వార్త . మే 17.వనపర్తి జిల్లా ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రం లోని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్. జిల్లెల.చిన్నారెడ్డి గారి నివాసంలో, ఆదివారం 111 మంది లబ్ధిదారులకు 28 లక్షల 20 రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను డా.జి. చిన్నారెడ్డి గారు పంపిణీ చేశారు. డా.చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసుకోలేని వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని అన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతూ, వారి ఆరోగ్యానికి కొండంత ఆసరాగా నిలుస్తుం దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదా రులకు అందజేస్తున్నామని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి గారికి డా.చిన్నారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల.యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం.దేవన్న యాదవ్, వనపర్తి జిల్లా మాజీ సోషల్ మీడియాకో కోఆర్డినేటర్ చంద్రశేఖర్,




వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల.చంద్రశేఖర్, శ్రీ రంగా పురం మండల జై కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, వనపర్తి మండల్ ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గట్టు.మన్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిలేటి శ్రీరంగాపురం సర్పంచ్, చిట్టిబాబు పెద్ద మునగల్చేడు సర్పంచ్, ఈశ్వర్ రెడ్డి, ఎంట్ల రవి, యుగంధర్ రెడ్డి,కొండన్న,బాల్ రాజు, సత్యం, బాలచందర్, రఘు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు. రాజు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

**డా.చిన్నా రెడ్డిని సన్మానించిన నూతన కార్యనిర్వహణాధికారులు.**

నీలగిరి వార్త . మే 17.వనపర్తి జిల్లా ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నూతనంగా 190 కార్యనిర్వహణాధికారి (EO )పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా కేబినెట్ లో ఫైల్ ఆమోదం తెలిపే విషయంలో పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని ఫైలు మంత్రి వర్గ ఆమోదం పొందే విధంగా కృషి చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారినీ కార్యనిర్వహణాధికారులు, ఆదివారం డా.చిన్నారెడ్డి గారి వారి నివాసంలో, పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు.డా.చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ..ఎన్నో ప్రాచీన ఆలయాలకు తగిన నిర్వహణ అధికారులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో నూతన 190 పోస్టుల మంజూరీతో పరిపాలన గాడిలో పడే అవకాశం కలదు.అలాగే వేల కోట్ల ఆస్తులు కాపాడే అవకాశం కలదని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యనిర్వహణాధికారులు బాధ్యతగా విధులు నిర్వహించి దేవాదాయ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు జనుంపల్లి జయపాల్ రెడ్డి , ప్రసాద్,శ్రీనివాస్ గౌడ్, యుగంధర్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల.యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ NSUI అధ్యక్షుడు ఎత్తం.చరణ్ రాజ్, ఎంట్ల రవి, సోషల్ మీడియా రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ ఇంటర్ విద్యార్థిని స్టేట్ ర్యాంకర్ బట్టు సౌమ్యకు నగదు బహుకరణ

సుల్తానాబాద్, మే17 నీలగిరి వార్త

జూబ్లీహిల్స్, హైదరాబాద్ నందు ఘనంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో స్టేట్ మార్కు సాధించినటువంటి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థిని బట్టు సౌమ్యకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు కాలేజ్ టెక్నికల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ దేవసేన చేతుల మీదుగా ఇరవై ఐదు వేల నగదు బహుమతిని అందించడం జరిగింది. తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో వెయ్యి మార్కులకు గాను తొమ్మిది వందల తొంభై నాలుగు మార్కులు సాధించి సౌజన్య రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి సత్కరించింది. అలాగే, ఎస్. కవిత సిఆర్టి ఇంగ్లీష్ లో వంద శాతం ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేసినందుకుగాను ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సౌమ్య స్టేట్ ర్యాంకు తీసుకువచ్చి తీసుకురావడం కేజీబీవీకి గర్వకారణమని, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైనదని, సౌమ్య ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ చదువుల్లో రాణించాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం, స్వప్న సంతోషాన్ని వ్యక్తం చేశారు..







# రైతుల ధాన్యంపై తాలు--తరుగు దోపిడీ ఆపాలి: టిఆర్పి జిల్లా యూత్ అధ్యక్షుడు జి. రవికుమార్

**కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాల్లేవని ఆగ్రహం**

నీలగిరి వార్త మే 17వనపర్తి జిల్లా ప్రతినిధి

రైతుల ధాన్యంపై తాలు--తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని వెంటనే ఆపాలని టిఆర్పి జిల్లా యూత్ అధ్యక్షుడు జి. రవికుమార్ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో చిరిగిన గోనె సంచులు, ధాన్యాన్ని కప్పేందుకు కవర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్రాగునీరు, ఎండకు నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా లేక రైతన్నలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తాలు--తరుగు పేరుతో క్వింటాల్‌కు కోతలు విధిస్తూ రైతులను బహిరంగంగా దోచుకుంటున్నారని విమర్శించారు. అకాల వర్షాలతో తడిసిన, మొలకెత్తిన ధాన్యంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనూ రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో అవినీతి, కమిషన్ దందాలపై చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను ఇకనైనా పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా భారీ ఆందోళనలు, కలెక్టరేట్ ముట్టడులు చేపడతామని జి. రవికుమార్ హెచ్చరించారు.




# బొప్పని రవికుమార్ - దివ్యావాణి లను ఆశీర్వదించిన మంత్రి వివేక్

**పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

మాడ్గులపల్లి మే 07 నీలగిరి వార్త

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ సోదరుడు బొప్పని రవికుమార్ వివాహం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సొంత అక్క సామ.పద్మ కూతురు దివ్యావాణి తో ఇటీవల అంగరంగ వైభవంగా జరిపించిన విషయం విదితమే. వీరివివాహ సమయంలో అత్యవసర అధికారిక కార్యక్రమాలు, నిరంతర ప్రభుత్వ బిజీ షెడ్యూల్ ఉన్న కారణంగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకాలేక పోయారు.ఈ నేపథ్యంలో బొప్పని నగేష్ కు ఇచ్చిన మాట ప్రకారం నవ వధూవరులైన బొప్పనిరవి కుమార్ -దివ్యావాణి లను ఆశీర్వదించడాని కి ఆదివారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేకంగా మిర్యాల గూడనియోజకవర్గం, మాడ్గుల పల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని నగేష్ గృహానికి విచ్చేసిన మంత్రి గడ్డం వివేక్, వెంకటస్వామి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.తోపుచర్ల గ్రామానికి మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్నారనే సమాచారం మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, దళిత, అంబేద్కర్, ప్రజాసంఘాలనాయకులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివేక్ వెంకటస్వామి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంత్రి వివేక్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులు బొప్పని రవికుమార్- ప్రభుత్వ ఉపాధ్యాయురాలు దివ్య వాణి లకు శాలువాకప్పి సన్మానించి, పుష్పగుచ్ఛాలుఅందించిశుభాకాంక్షలు తెలిపి వీరివై వాహిక జీవితంనిండు నూరేళ్లుసుఖసంతోషాలతో, అన్యోన్యంగా కొనసాగాలని ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు



సామ.రాజు,ప్రముఖఅంబేద్కరిస్టులు డా. జాడీ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాస్ సతీష్ కుమార్ ,ఎకుల రాజారావు, మాల మహానాడు జిల్లా నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. శ్రీనివాస్ రెడ్డి,షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, చింతమళ్ళ ఆనంద్ కుమార్, అభినవ్, మీసాల నాగేందర్, రెడ్డిమల్ల రవి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ వేముల రాము,షేక్ ఖలీల్ పాషా, మంగ అంజి,బొప్పని లక్ష్మయ్య బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవ దంపతులను ఆశీర్వదిం చేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొబ్బని నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఆషాడపు క్రాంతి!


సుల్తానాబాద్ మే 17 నీలగిరి వార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం గాంధీనగర్ కు చెందిన ఆషాడపు క్రాంతి ఎన్పీడీసీఎల్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు ఆషాడపు క్రాంతి అత్యవసర సమయంలో రక్తదానం చేశారు.కరీంనగర్ పట్టణంలోని ఆర్కిడ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ గాలిపెల్లి కుమార్ ను సంప్రదించగా సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత ఆశాడాపు క్రాంతి కు సమాచారం తెలుపగా వెంటనే స్పందించి కరీంనగర్ కు వచ్చి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ఇరవై ఒకటవ సారి రక్తం ఇవ్వడం జరిగింది.క్రాంతి ఏ ప్రదేశంలో అయిన రక్తం, ప్లేట్లెట్స్, ప్లాస్మా అవసరం అని సమాచారం తెలిపితే తన సంత ఖర్చులతో కరీంనగర్, హైదరాబాద్, పెద్దపల్లి వంటి ప్రదేశాలలకి వెళ్లి రక్తదానం, చేసి రావడం జరిగిందన్నారు.అత్యవసర సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన క్రాంతి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు, స్నేహితులు అభినందించారు..




# మహిళా డిగ్రీ కళాశాల లో అట్టహాసంగా ముగిసిన విద్యా వారోత్సవాలు - దాతలకు సన్మాన కార్యక్రమం

సిద్దిపేట మే 16, నీలగిరి వార్త




స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అధ్యక్షతన విద్యా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి కళాశాలకు చేయూతనిచ్చిన దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు జోత్స్న రెడ్డి హాజరై కళాశాల ఉన్నతి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపక సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాలకు ఆర్ఓ ప్లాంట్ విరాళంగా అందజేసిన మద్దుల సోమేశ్వర్ రెడ్డి, కళాశాల కు అన్నివేళలా సహకరిస్తున్న అలయన్స్, వాసవి మరియు స్నేహ క్లబ్ బాధ్యులు మాంకాల నాగరాణి, చోల్లేటి నాగభూషణం, ఆత్మారామ్, ధనుంజయ్, మంజుల, కైలాష్, నరేష్ మరియు కళాశాలలో చదివి సీనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రసజ్ఞలకు శాలువాలు, జ్ఞాపికలను అందజేస్తూ ఘనంగా సత్కరించడం జరిగింది.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్వేత, డాక్టర్ స్రవంతి, ప్రసాద్,డాక్టర్ స్వప్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో మేటి ప్రసాద్స్ ఫౌండేషన్: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదివారం నాడు ఎస్ ఆర్ ఎస్టేట్స్ కమిటీ హాల్ లొ 16వ ఉచిత మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ,, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి అడ్మిట్ , రక్త పరీక్షలు,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ సేవ చేసేవారు ఇంట్లో కూర్చుని మాట్లాడటం కాదు ప్రజల లోకి వచ్చి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒకచక్కటి ఉదాహరణ అని వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, మరియు స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు .మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ ,ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , సమ్మెట ప్రసాద్, స్వామి, డాక్టర్



రవి, ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి, ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఎస్ ఆర్ ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, వెంకటేశ్వర్లు, బాబ్జీ, మూర్తి, శ్రీ రామ చంద్ర మూర్తి, సత్యనారాయణ, సాంబయ్య, నాని తదితర సభ్యులు పాల్గొన్నారు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 312 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండారి తిరుపతి

## - పార్టీ బలోపేతం, ప్రజాసేవే లక్ష్యమని స్పష్టం

**శంకరపట్నం మే 17, నీలగిరి వార్త :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బండారి తిరుపతి మండల ప్రజలకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన, ఈ బాధ్యతను అత్యంత గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, టీపీసీసీ సభ్యులు మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్‌కు, జిల్లా మరియు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా శ్రమించి సేవలందించిన మాజీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ సేవలను ఈ సందర్భంగా బండారి తిరుపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, కష్టపడి పనిచేసిన తీరు కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. పార్టీ బలోపేతానికి గత నాయకులు చేసిన కృషిని కొనసాగిస్తూ మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. తన నియామకం అనంతరం ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, సోషల్ మీడియా వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు తనపై ఉంచిన ప్రేమ, విశ్వాసం మరియు



ఆశీర్వాదాలు తన బాధ్యతను మరింత పెంచాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. శంకరపట్నం మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని బండారి తిరుపతి హామీ ఇచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి యువత, మహిళలు, రైతులు మరియు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కి కమల ప్రసన్న నగర్ రెండు గ్రూపులను పిలిచినా సిఐ

**మహాదేవపురం నీలగిరి వార్త**

కమల ప్రసన్న నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో ఎలక్షన్ ప్రాసెస్ విధివిధానములు ను కొంతమంది కాలనీకి సంబంధించిన వ్యక్తులు పాత అధ్యక్షుల వారిని విచారించకుండానే ఏకపక్షంగా ప్రజాస్వామ్యమునకు వ్యతిరేకంగా అపహాస్యం చేస్తూ, మనందరి హక్కులు కాలరాస్తూ ఒక ఎలక్షన్ ఆఫీసర్ కు ప్యాకేజీ ఆఫర్ చేసి మమ్మల్ని రన్నింగ్ కమిటీ వారిని మరియు అబ్జర్వర్షను సంప్రదించకుండా కమిటీ హాల్ తాళాలు పగలగొట్టి ఒకే ఒక రోజు 23.09.2025 న అకస్మాత్తుగా ఎలక్షన్ నోటిఫికేషన్ అనధికారికంగా అసంబద్ధముగా ప్రకటించి ఒక వర్గం వారికి కొమ్ము కాస్తూ కనీసం 15 రోజులు ఇవ్వాల్సిన సమయాన్ని కేటాయించకుండా నాలుగు రోజులలో వారి స్వార్థం కోసం కేవలం నామినేషన్ వేసే వారికి కేవలం ఐదు గంటల మాత్రమే ఇచ్చి, పూర్తిగా ఒక గ్రూపు వారినీ పూర్తిగా ఎలక్షన్స్ లో పాల్గొనకుండా చేయుటకు చేసిన కుతంత్రములు మేము అనగా పాత కమిటీ సభ్యులందరం కలిసి వ్రాతపూర్వక మేము, మా కమిటీ తరపున ప్రశ్నించేసరికి జుశ్రీవష్అశీఅ ఆఫీసర్ తప్పు అయినది. అని మాకు రాతపూర్వకంగా మాకు లెటర్ ఇచ్చిన విషయం అందరి కి తెలిసినదే. ఇంకోక అతను ఎలక్షన్ ఆఫీసర్ జనార్దన్ అనే అతను ను పట్టుకొచ్చి మరల ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్యాకేజీ మహిమతో అడ్డదారులు తొక్కిస్తూ తు తు మంత్రముగా ఎలక్షన్ కమిటీని నిర్ధారించుకొని పాత తప్పులు తడక, నోటిఫికేషన్ ఆధారంగానే అప్పటి నుంచి కొన్ని అనై తిక కార్యక్రమంలు చేస్తూ ఓటర్లను భయభ్రాంతులను గురి చేస్తూ ఉండటం మనం గమనిస్తూన్నాము. కేవలం 5 నుంచి 10 మంది, రాజ్యాంగానికి విరుద్ధంగా అప్రజాస్వామీకంగా అనైతికమైన కార్యక్రమంలో ఏకపక్షముగా నిర్ణయం తీసుకొని, మన అందరి తల రాతలు వ్రాస్తూ ఎలక్షన్ ప్రాసెస్ ను అపహాస్యం చేస్తున్నారు మరో సారి సలహా ఇస్తున్నాము, ఇట్టి కార్యక్రమంలును కాలనీలో ప్రజానీకం చూస్తున్నది, మీకు తగిన సమయంలో కీలు చూసి వాత పెట్టడానికి ప్రజానీకం ఎలా బుద్ధి చెప్పాలో ఆలా బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయిన ఇలాంటి సమయలో ప్రజా కోర్ట్ లో చట్టప్రకారం న్యాయ ప్రకారం శిక్ష అనుభవించక తప్పదు. ముందు ఇవి ఏవి నిలబడవు, చట్టం ముందు అందరూ సమానులే అనే నానుడి అందరికీ తెలిసిన విషయమే. ఆ పెద్ద మనిషి, ఏ విధముగా అయినా ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా, ప్రెసిడెంట్ కావాలి అనే పగటి కలల కంటున్నాడు. ఈ పిచ్చి ఒక పరాకాష్ట భావించవచ్చు ఝఎ 11వ తేదీన కోర్టు నుండి ఎంక్వయిరీ ఉన్నదని సిఐ గారు ఫోన్ చేయడం జరిగింది...... 12వ తేదీన రెండు గ్రూపులు వెళ్లడం జరిగింది... జగద్గిరిగుట్ట పిఎస్ సిఐ గారు ఏమన్నారు అంటే ఎలక్షన్స్ ఎలా జరిగాయి ఏ విధంగా జరిగాయి శ్రీశైలం ఎన్ని ఓట్లతో నీవు గెలుపొందావు మరి ఎలా గెలిచావు ఎలక్షన్స్ ప్రక్రియ సుజావుగా జరిగిందా లేదా అని.... అబ్జర్వర్ డాక్టర్ మహేందర్ ని అడగడం జరిగింది.. అలాగే పాత ప్రెసిడెంట్ ఎన్ని ఓట్లతోని గెలిచారు ఓటర్ ఐడి కార్డులు ఇచ్చారా లేదా ఇప్పుడు కూడా కొత్తవి ఇష్యూ చేశారా లేదా అని అడగడం జరిగింది అలాగే ఎలక్షన్స్ లో ఓటింగ్ జరగా నందున మీరు చేసింది తప్పు అని చెప్పి మరి మరలా జనరల్ బాడీ పెట్టుకుని ఎలక్షన్స్ చేసుకోండి అని సూచనలు ఇవ్వడం జరిగింది ఇకనైన మేము వారికి మరో మారు సలహా ఇస్తూ పద్ధతి ప్రకారం, రాజ్యాంగం బద్దంగా, కమిటీ సభ్యుల అంగీకారం ప్రకారము జరగబోయే ఎలక్షన్స్ ప్రక్రియలో పాల్గొని కచ్చితమైన ఓటు, నికాసైన వ్యక్తి అనే నినాదం తో అతి త్వరలో మనమందరం ఎలక్షన్స్ అబ్సర్వర్ ను ఎలక్షన్స్ తేదీలను కన్ఫామ్ చేసుకొని ప్రజా స్వామ్య బద్ధముగా జరిగే ఎలక్షన్స్ ప్రక్రియలో పాల్గొని, మనకు భారత రాజ్యాంగం ప్రసాదించిన, ప్రాథమిక హక్కులు, ఎలక్షన్స్ లో, ఓటు హక్కులు ఎలక్షన్నొ పోటీ చేయుటకు హక్కులు కాపాడు కోవటానికి, చైతన్య వంతమై, ఆదర్శవంతాముగా అందరికీ అనుకూలంగా ఉండాలి. అని పాత కమిటీ సభ్యుల అభిప్రాయం.

# జన్నారం మండలవ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 17 మే నీలగిరి వార్త )**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జన్నారం మండల అధ్యక్ష కార్యదర్శులను ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు రాలుగా మగ్గిడి జయ, ప్రధాన కార్యదర్శిగా పూసవేర్ల రాజన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా జన్నారంలో జరిగిన సంఘం సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొండగుర్ల లింగన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడూ రైతులు, రైతు కూలీల హక్కుల కోసమే నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. నూతన కమిటీతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నూతన కమిటీ రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# పంగిడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ విజేత ఐ పంగిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: జిల్లా స్థాయిలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామం రాచపోతు గోపి సారథ్యంలో నిర్వహించిన పంగిడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ పోటీల్లో ఐ పంగిడి జట్టు విజేతగా నిలిచి 1 లక్ష 11 వేల 118 రూపాయల ప్రైజ్ మని తోపాటు షీల్డ్ కైవసం చేసుకున్నారు. ముందుగా టాస్ గెలిచిన చాగల్లు జట్టు 20 ఓవర్లలో 113 పరుగుల వద్ద ఆల్ ఔట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఐ పంగిడి జట్టు 18 ఓవర్ల లో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుని విన్నర్గా నిలిసింది. మొదటి స్థానంలో నిలిచిన ఐ పంగిడి జట్టుకు 1 లక్ష 11 వేల 118 రూపాయల ప్రైజ్ మనీ ని అందజేశారు. రన్నర్ టీంకు 40 వేల రూపాయల ప్రైజ్ మనీ తో పాటు, షీల్డ్ అందజేశారు. ఏప్రియల్ 24 న ప్రారంభమైన ఈ పోటీల్లో 24 టీంలు పాల్గొనగా 50 మ్యాచ్ లు నిర్వహించారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ చాగల్లు టీమ్ ప్లేయర్ డేవిడ్, బెస్ట్ బ్యాట్స్మెన్ గా ఐ పంగిడి టీమ్ ఆటగాడు ఆనంద్, బెస్ట్ బౌలర్ గా గోవర్ధనగిరి మెట్ట ఆటగాడు భాష కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు ఐ పంగిడి పవన్ కళ్యాణ్ పాండవసేన 50 వేల రూపాయలు, ఎంకె క్రికెట్ టీమ్ మణికంఠ, అడపా శ్రీను జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆటగాళ్లకు మంచినీటిని అందజేశారు. విన్నర్, రన్నర్లకు ఐ పంగిడి మాజీ సర్పంచ్ కోమటి కృష్ణంరాజు ట్రోఫీలను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతులను తన్మయి ఎంటర్ ప్రైజెస్ అదినేత రాచూరి గణేష్ అందజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ సర్పంచ్ లు కోమటి కృష్ణంరాజు, గోశాల నాగార్జున, వైఎస్ఆర్సీపీ నాయకులు చౌటపల్లి వీరన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పాక విజయకుమార్, జనసేన నాయకులు పెరుగు శివ, బొల్లా నాగు, సిరిబొమ్మల నరేష్, కోమటి వివేక్, కాసింశెట్టి బలరాం తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు







# యువకుడు ఆత్మహత్య

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక లోని గోధావరి నది తీరం లో స్మశాన వాటిక సమీపంలో ఉన్న వెదురు చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మ హత్యకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం వెలుగు చూసిన సంఘటన వివరాల ప్రకారం మృతిచెందిన యువకుడు తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం, మునుకోడవలి గ్రామస్థుడు రాయుడు నూకరాజు కొడుకు గా గుర్తించారు. మృతి చెందిన యువకుని పేరు రాయుడు దొర బాబు (25 సం), అని తెలియ వచ్చింది. తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# తోట త్రిమూర్తులని కలిసిన తోట రామకృష్ణ

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఎమ్మెల్సీ,పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,మండపేట నియోజవర్గం వైసిపి ఇంచార్జ్ తోట త్రిమూర్తులు ని వెంకటపాలెం స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ,కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం



## భగవంతుడి ఆశీస్సులు రవికుమార్ యాదవ్ పై ఉండాలని ప్రత్యేక పూజలు..

### - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కి జన్మదిన శుభాకాంక్షలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆకాంక్షిస్తూ రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మసీద్ బండ లోని బీజేపీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహబూబ్ పేట్ డివిజన్ నలుగురు వేదపండితులు సన్నాయి మేళాల తో వేడుక గా వెళ్ళి ప్రత్యేక ఆశీర్వాద పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ముందు ముందు మరెన్నో ఉన్నత పశువులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాజే రావు శ్రీను, రెడ్డమ్మ,, రాము, డివిజన్ సీనియర్ నాయకులు, మారబోయిన రవి కుమార్ యాదవ్ అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.




# సామాజిక సేవలో మేటి ప్రసాద్స్ ఫౌండేషన్: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదివారం నాడు ఎస్ ఆర్ ఎస్టేట్స్ కమిటీ హాల్ లొ 16వ ఉచిత మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ,, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి అడ్మిట్ , రక్త పరీక్షలు,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ సేవ చేసేవారు ఇంట్లో కూర్చుని మాట్లాడటం కాదు ప్రజల లోకి వచ్చి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒకచక్కటి ఉదాహరణ అని వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, మరియు స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు .మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ ,ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , సమ్మెట ప్రసాద్, స్వామి, డాక్టర్ రవి, ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి, ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఎస్ ఆర్ ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, వెంకటేశ్వర్లు, బాబ్జీ, మూర్తి, శ్రీ రామ చంద్ర మూర్తి, సత్యనారాయణ, సాంబయ్య, నాని తదితర సభ్యులు పాల్గొన్నారు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 312 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## అఖిలభారత గౌడ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా పండాల దశరథ గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల మేములయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా పండాల దశరథ గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రాని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దశరథ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ భాద్యతను అప్పగించిన అధ్యక్షులు వేములయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పద్మజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# బ్రాహ్మణుల సంక్షేమం కోసమే నిరంతరం కృషి బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్

### -బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్న పరిషత్ ముందు ఉంటుంది:

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే17):**

రాష్టంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రహ్మణ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొత్తపేటలో న్యూమారుతినగర్ లోని బాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వై. భవాని, వైష్ణవి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్. వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఆర్థిక, విద్యా. వైద్య సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆందరూ కలిసి కట్టుగా ఉండి తమకు రావలసిన సంక్షేమ పథకాలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో బ్రహ్మణుల ఆచివృద్ధి ఆనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్న బ్రాహ్మణ పరిషత్ ముందు ఉంటుందని తెలిపారు. ఆనేక సంవత్సరాలు ఏపీలో విజయవంతం కొనసాగుతున్న బ్రాహ్మం క్రెడిట్ సొసైటీ పై అక్కడి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని మాన దగ్గర అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీకి 100 కోట్ల నిధులు సమకూర్చే లక్ష్యంగా ముందుకు సాగుతాయని తెలిపారు. సొసైటికి నేను కూడా ఫండ్ ఇస్తానని తెలిపారు. రాష్టులో ఉన్న సంఘాల సహకారంతో పరిషన్ను బలోపేతం దేవీ సంక్షేమం పథకాలు అందించడంతో చరిత్రలో నిలబడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్టంలోని అన్ని జిల్లాలను తిరిగి బ్రాహ్మణ సమాజ ఉన్నతి, సంక్షేము పునర్నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శేషసాయి వర ప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తులసి శ్రీనివాస్, జనార్ధన్ మూర్తి . వక్కలంక శ్రీనివాస్. దుడ్డు సుబ్రహ్మణం, వారణాసి వంశీ. చైతన్యపురి మాజీ కార్పొరేటర్ రంగ నర్సింహగుప్త, పప్పు వెంకట్, కర్రా మూర్తి. ఆంజకేయులు, అబ్బుర్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

కాషాయ దళపతి కల్మషం లేని వ్యక్తి ప్రజల మంచి కోరే మానవత వాది ప్రతిక్షణం ప్రజల కోసం తపించే జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం నిరంతరం తపించే యువ నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మసీదు బండ బిజెపి ఆఫీసు నందు ఆదివారం గ్రాండ్ గా బర్త్ డే సెలబ్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగులు మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ మియాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి బిజెపి సీనియర్ నాయకులు బావురి చోటా రామ్ బిజెపి యువ మోర్చా నాయకులు సిరిపాటి దుర్గాప్రసాద్
చల్లా నవీన్ పత్తి శివమణి బావురి ప్రేమారాం బావురి సురేష్ కుమార్, సంఘ సేవకులు వై. వి రమణ తది తరులు పాల్గొన్నారు.




## అఖిలభారత గౌడ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా పానుగుల్ల సుజాత గౌడ్ నియామకం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల మేములయ్య గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పానుగళ్ళ సుజాత గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రాని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుజాత గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ భాద్యతను అప్పగించిన అధ్యక్షులు వేములయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పద్మజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# కుంట్లూరులో వైభవంగా 'హిందూ సమ్మేళనం'

**హయత్ నగర్ నీలగిరి వార్త:**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'హిందూ సమ్మేళనం' కార్యక్రమం శనివారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి అధ్యక్షుడు బద్దం హరీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ చిలువోజు మురళి చారి అధ్యక్షతన జరిగిన ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా గీతా విజన్ ప్రాజెక్ట్ మరియు సనాతన సింధు సత్సంగ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, ముఖ్య వక్తగా విశ్వ హిందూ పరిషత్, కవి, రచయిత ఏడుదొడ్ల మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హిందూ ధర్మం అనేది కేవలం పూజలు మాత్రమే కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి హిందువులంతా ఒకే కుటుంబంగా సంఘటితం కావాలని, సనాతన ధర్మ పరిరక్షణే దేశానికి శ్రీరామరక్ష అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ అధ్యక్షుడు బద్దం హరీష్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, నిర్వహణ కమిటీ సభ్యులు సాదు శ్రీనివాస్ ముదిరాజ్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, కొలను దామోదర్ రెడ్డి, పిన్నింటి సుధాకర్ రెడ్డి, చుంచు బాల్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, సుర్వి సురేష్, బంగారు మదన్, పలు పార్టీల నాయకులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండలంలో 10వ తరగతి ఫలితాల్లో సుకీర్తి ఫస్ట్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



ముజఫర్ అహ్మద్ నగర్‌కు చెందిన విద్యార్థిని రేపన్ సుకీర్తి పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో మొత్తం 514 మార్కులు సాధించి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచింది. అమ్మమ్మ శాంతమ్మ ఇంటి వద్ద అరుగుల పై కూర్చుని శ్రద్ధగా చదువుతున్న ఆమె ఆసక్తిని గమనించి పాస్టర్ సుకుమార్ సుకీర్తి తల్లి తండ్రులైన సరోజా, శ్రీకాంత్ లు దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని తెలిసి పటాన్ చెరు లోని తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేర్పించారు. చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ, క్రమశిక్షణతో చదివి ఈ ఫలితాన్ని సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె విజయంపై తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని స్థానికులు ఆకాంక్షించారు.

## ఘనంగా టాస్మా ఇండియా రిఫరెన్స్ సెమినారు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

పసుమాముల లోనిసిఆర్ కిడ్స్ స్కూల్లో టాస్మో ఇండియా ఆర్గనైజేషన్ వారు ఆదివారం నిర్వహించిన, తెలంగాణ స్టేట్ మార్షల్లాట్స్ మాస్టర్స్ రఫ్రీ సెమినార్ లో దాదాపు 42 మంది మాస్టర్స్ పాల్గొన్నారు. నిర్వాహకులు మాస్టర్ సత్య శంకర్ ,మరియు సి ఆర్ స్కూల్ ఫౌండర్ మాస్టర్ బి.చందర్రావు తెలిపారు .ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి మాస్టర్స్ పాల్గొన్నారు.



## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల - విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా మే 11 నుంచి మే 17, 2026 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్నగర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి, అలాగే వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థుల్ని కళాశాల సన్మానించింది. ఉత్తమ ప్రతిభా విద్యార్థులుగా గుర్తించబడినవారి పేర్లో వీ.ూషె రసాయనశాస్త్రం అభ్యసిస్తున్న దశరథ్, హరివెన్నెల, మహాలక్ష్మి, శ్రీ వాణి, వీదీూ అభ్యసిస్తున్న గాయత్రి, దశరథ్, ఎండీ . అలీ అన్సారీ,వీ.ూ. తెలుగు చదువుతున్న మురారి ఉన్నారు. అలాగే జాతీయ స్థాయి చెస్ క్రీడాకారుడు పూర్వ విద్యార్థి వానరసి జగన్ ను కూడా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపకులు సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల విద్యార్థులకు అభ్యర్థనగా, డిగ్రీ కాలంలోనే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించి దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయమని సూచించారు. తపనతో కొనసాగితే విద్యార్థులు తమ ఇష్టమైన రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న యూనివర్సిటీలలోని మంచి గ్రంథాలయ వనరులను వినియోగించి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలోనే వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవ్వాలని, అది తదుపరి ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి, రవి ప్రసాద్, దేవయ్య, సత్యనారాయణ, జయ కాగడా, అనురాధ, నదిరా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటగిరి చౌడేశ్వరి ఆలయంలో జేష్ట అమావాస్య సందర్భంగా ఘనంగా పూజలు.

కోటగిరి, మే 16, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో జేష్ట అమావాస్య రోజు సందర్భంగా రాత్రిపూట అమ్మవారిని తీసుకొని ఊరు చివరన శ్రీ రామలింగాల వద్ద వెళ్లి అక్కడ శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం జరిపి రాత్రి 12 గంటలకు తిరిగి శ్రీ చాముండేశ్వరి ఆలయానికి వచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం రోజు న ఉదయం అమ్మవారి ఆలయంలో నూతన వస్త్రాలు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు దేవాంగ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చాముండేశ్వరి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ మంచి కలగాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, గ్రామ పెద్దలు తేల రవికుమార్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, దేవాంగ కుల సంఘ సభ్యులు ఆర్ అండ్ బి డి ఈ అదిలాబాద్ ప్రవీణ్ కుమార్, వడ్డే గంగారాం, వడ్డే దత్తు, వడ్డే నర్సింలు, దాబా శ్రీనివాస్, దాబా నాగభూషణం, దాబా రమేష్, కుల సంఘ సభ్యులు ముత్తైదులు ఆడపడుచులతో అమ్మవారికి ప్రత్యేక గాజులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా చాముండేశ్వరి దేవి పండుగను నిర్వహించారు.



## రాజన్న గోశాలకు 65 ట్రాక్టర్ల ఎండు గడ్డి విరాళం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐదేళ్లుగా రైతుల నిరంతర సేవ.. భక్తులకు ఆలయ ఈవో రమాదేవి కృతజ్ఞతలు

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపురం గోశాలకు రైతులు తమ ఉదారతను చాటుకున్నారు. పెద్దపెల్లి జిల్లా కనుకుల, మారుతినగర్, రామునిపల్లి, తొగర్రాయి ప్రాంతాలకు చెందిన జానకిరామ్ ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ఈ ఏడాది భారీ స్థాయిలో 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని గోశాలకు విరాళంగా అందజేశారు. గత ఐదేళ్లుగా ఈ అసోసియేషన్ సభ్యులు, రైతులు గోశాలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఐదేళ్ల క్రితం కేవలం 10 ట్రాక్టర్ల గడ్డితో ప్రారంభమైన వీరి సేవా కార్యక్రమం, నిరుడు 45 ట్రాక్టర్లకు, ఈ ఏడాది ఏకంగా 65 ట్రాక్టర్ల స్థాయికి చేరుకోవడం విశేషం. గోవులపై ఉన్న భక్తిశ్రద్ధలతోనే రైతులంతా కలిసికట్టుగా ఈ భారీ విరాళాన్ని సేకరించి తీసుకొచ్చారు. గోశాలకు చేరుకున్న రైతులు ఈ విరాళాన్ని దేవస్థానం డీఈఓ భాస్కర శర్మకు అధికారికంగా అందజేశారు.







## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అమ్మ నాగుల రామలక్ష్మి మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాగుల రామలక్ష్మి భౌతికయానికి నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు..వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.




# ఎంసెట్ 2026 ఫలితాలలో “అల్ఫోర్స్” చారిత్రత్మక విజయం!

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

- 2026 ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మరియు ఫార్మసి ఫలితాలలో మా “అల్ఫోర్స్” విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని ర్యాంకులు సాధించారు. డి.రిత్విక్ (అగ్రికల్చర్ మరియు ఫార్మసి విభాగములో) 11వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలవగా పి.చరణ్ (ఇంజనీరింగ్ విభాగములో) 22 వ ర్యాంకుతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. తరువాత సి. హెచ్. లక్ష్మీహసిని (ఇంజనీరింగ్ విభాగములో 74, నిదా (అడఫా) 157, పి.అక్షయ (ఇ) 251, ఎల్. అర్యన్రావు (ఇ)252, మహ్మద్ హూసేన్ (అడఫా) 272, వి. రుచిత (ఆడఫా) 293, ఏ. నాగసింధు (ఇ) 330, బి. అభిఘ్న (ఇ) 430, వి సుహాసిని(ఇ) 439, వి శ్రేయస్ రెడ్డి (ఇ) 487, జె. నయన్ (అడఫా) 505, జి చైత్ర (ఇ) 506, బి.లిఖిత్సాయి (ఇ) 538, ఎల్. అనంతసాయి (అడఫా) 543, కె.అక్షిత (ఆడఫా) 555, జి. లాస్యరెడ్డి (ఇ) 614, జి హర్షిత (అ డ ఫా) 637, టి .హర్షిత (అ డ ఫా) 697, టీ .సహస్ర (ఇ)739, జె. జస్రిత్స సాయి (ఇ)745, డి. విశ్వతేజ (ఇ) 772, యమ్. సిరిమణి (అడఫా) 814, సయ్యద్ మలాజోద్దీన్ (అడ ఫా) 836, షరిన్ఫాతిమా (అడఫా) 898, కె. ధనుష్ (ఇ) 904, పి.చంధన(ఆడఫా) 905, యన్. జస్వంత్సాయి (అడఫా) 921, కె. అక్షయ (ఇ) 951, ఎల్. ప్రణయని(ఇ) 954, ఏన్. రత్నప్రకాశ్ (ఇ) 961, ర్యాంకులతో అల్ఫోర్స్కు అఖండ విజయం అందించారు. 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 57 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 88 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 127 మంది విద్యార్థులు 4000 ల లోపు 169 మంది విద్యార్థులు 5,000ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేయుచున్నాను. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం “అల్ఫోర్స్”కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నాయి. ఈ మధ్య ప్రకటించబడిన ఫలితాలలో కూడ “అల్ఫోర్స్” చారిత్రాత్మక విజయం సాదించింది. 450 మంది విద్యార్థులు కు అర్హత సాదించడం “అల్ఫోర్స్” మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల కృషివల్ల “అల్ఫోర్స్” ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుంది. రాబోయే మరియు చీజుజు ఫలితాలలో కూడ “అల్ఫోర్స్” మహట్నన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. జూూజజు - 2026 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా “అల్ఫోర్స్” చిన్నారులను మరియు వారి తల్లిదండ్రులను నేను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.







## వేములవాడ రూరల్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రూరల్ బిజెపి నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు అవుతున్నప్పటికీ వడ్ల కొనుగోలు లో జరుగుతున్న జాప్యం వల్ల మరి ముఖ్యంగా కాంట వేసే సమయంలో రెండున్నర కిలోలు తరుగు తీయడం వల్ల రైతుల నష్టపోతున్నారని తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలన్నారు. లారీలకు బస్తాకు రెండు రూపాయలు అదనంగా రైతు వద్ద నుంచి తీసుకుంటున్నారు. మరోపక్క మిల్లర్లు కూడా తరుగును తీయడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు గత ఎలక్షన్లలో స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన వాగ్దానం ప్రకారం తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేసి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు మారం రాజేందర్ ఆది జలంధర్ నల్ల వెంకటరెడ్డి సాగర్ల నరేష్ గోపు రమేష్ సుంక దివాకర్ బిజెపి నాయకులు గ్రామాల రైతులు పాల్గొన్నారు గ్రామల రైతులు పాల్గొన్నారు.

# బండపల్లిలో చెరువులో మునిగి యువకుడు మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గతంలో ఈత సరదా ఇంట్లో విషాదం కాకూడదని ప్రకటన విడుదల చేసిన ఎస్ఐ రమేష్రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఒక యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండపల్లి గ్రామానికి చెందిన మల్యాల నర్సయ్య కుమారుడు సృజన్ (18) ఆదివారం కావడంతో స్నేహితులతో కలిసి స్థానిక గ్రామ చెరువుకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. అయితే, నీటి లోతును అంచనా వేయలేకపోవడం, ప్రమాదవశాత్తు నీట మునగడంతో సృజన్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. యువకుడి మరణంతో బండపల్లి గ్రామంలో ఒక్కసారిగా శోకసంద్రం అలుముకుంది. కొడుకు మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ ఒక ప్రకటనలో అధికారికంగా ధృవీకరించారు...

### ఈత సరదా విషాదం కాకూడదు: ఎస్ఐ జిల్లెల రమేష్..

ఈ ప్రమాదంపై చందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ జిల్లెల రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, చిన్న పిల్లలు ఈత సరదాతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా దిగడం ప్రమాదకరమని హెచ్చరించారు. గతంలోనే తాము చందుర్తి మండల ప్రజలకు ఈ విషయమై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ ప్రకటనలు విడుదల చేశామని గుర్తు చేశారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, ముఖ్యంగా సెలవు రోజుల్లో వారిని నీటి వనరుల వైపు వెళ్లకుండా చూసుకోవాలని ఎస్ఐ రమేష్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.







# వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియామకమైన సోయినేని కరుణాకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియామకమైన సోయినేని కరుణాకర్ గత 20 సంవత్సరములుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఎదురుగట్ల సర్పంచ్ గా అన్ని రకాల అనుభవం ఉన్న వ్యక్తి నియామకం కావడం రూరల్ మండలం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు

# వేములవాడ ప్రెస్ క్లబ్-143) నూతన అధ్యక్షునిగా కొలిపాక నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆధ్యాత్మిక క్షేత్రమైన వేములవాడ ప్రెస్ క్లబ్ ౧ఖ౭జీ (౧-143) నూతన బాధ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ కొలిపాక నర్సయ్యను క్లబ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్ని రోజులుగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికపై జరుగుతున్న చర్చలకు, ఉత్కంఠకు తెరదించుతూ, జర్నలిస్టులందరి సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం విశేషం. ఆదివారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. క్లబ్‌లోని సీనియర్, జూనియర్ జర్నలిస్టులందరూ ఒకతాటిపైకి వచ్చి, ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కొలిపాక నర్సయ్య నాయకత్వాన్ని బలపరిచారు. జర్నలిజంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, అందరితో కలుపుగోలుగా ఉండే తత్వం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని సభ్యులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షునిగా ఎన్నికైన అనంతరం కొలిపాక నర్సయ్యకు సహచర విలేకరులు ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న వేములవాడ జర్నలిస్టులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ ప్రెస్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్తానని, వేములవాడలోని జర్నలిస్టుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. క్లబ్ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, క్లబ్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల వంటి మౌలిక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కొలిపాక నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల వేములవాడలోని రాజకీయ నేతలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నర్సయ్య నాయకత్వంలో వేములవాడ ప్రెస్ క్లబ్ మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు




# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విద్యాశాఖ విజయోత్సవం ముగింపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి.. అభినందించారు.పదో తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు.బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరు అయిన టీచర్లను సన్మానించారు.










# ఎల్కతుర్తిలో హత్య కేసు ఛేదించిన పోలీసులు - నిందితుడు అరెస్ట్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలోని కల్లు మండవ వద్ద జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు మృతుడు గోడిశాల విజయ్ కుమార్ భార్య శ్వేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కినేపల్లి అఖిల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు పోలీసుల కథనం ప్రకారం కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అక్కినేపల్లి అఖిల్ (32) తన భార్యతో మృతుడు విజయ్ కుమార్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో హత్యకు పక్కా ప్రణాళిక రచించాడు ఈ నెల 14వ తేదీ ఉదయం కాశీబుగ్గలో కొబ్బరి బోండాలు నరికే కత్తి కొనుగోలు చేసి దానిని తన పల్సర్ బైక్ ట్యాంక్ కవర్‌లో దాచుకున్నాడు అనంతరం విజయ్ కుమార్ ప్రతిరోజులాగే ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న కల్లు మండవకు వస్తాడని తెలిసి అక్కడికి వెళ్లాడు అక్కడ విజయ్ కుమార్‌తో కలిసి కల్లు తాగుతూ స్నేహపూర్వకంగా మాట్లాడిన అఖిల్ అతను అప్రమత్తంగా లేని సమయంలో కత్తితో తల కుడి చేయి వీపు ఛాతిపై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు ఘటన అనంతరం అక్కడి నుంచి బైక్‌పై పరారైనట్లు వెల్లడించారు తేదీ 16-05-2026 శనివారం సాయంత్రం ఎల్కతుర్తి లోని సత్యసాయి గార్డెన్స్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని వద్ద నుంచి బైక్ మరియు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు



# ఇందిరానగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

## 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన వాసన్ ఐ కేర్ వైద్య బృందం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా జరిగింది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు సుమారు 200 మంది గ్రామస్థులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు కంటి చూపు మనిషికి అమూల్యమైన వరమని ప్రతి ఒక్కరూ కళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు సమయానికి పరీక్షలు చేయించుకుంటే అనేక కంటి వ్యాధులను నివారించవచ్చన్నారు ముఖ్యంగా మధుమేహం రక్తపోటు ఉన్నవారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ అనిశెట్టి చేతన్ కుమార్ ఏఆర్ టెక్నీషియన్ వినయ్ ఆప్తమెట్రిస్ట్ ప్రశాంతి గ్రామస్తులు కోరే రవీందర్ సాత్తురి నరేష్ సందెల నరేష్ బొంకురి రాజీవ్ గాంధీ తాడూరి సదానందం కడారి దాస్ సాత్తూరి ఐలయ్య గద్దల సంపత్ కోరే శ్రీనివాస్ కడారి దేవయ్య గొర్రె కిరణ్ నక్క బింరాజ్ భోగం తిరుపతి భోగం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ వైద్యులు రమాటాలజిస్ట్ డాక్టర్ విఘ్నేష్ ఎం.డి ఆధ్వర్యంలో. దీర్ఘకాలిక కీళ్ళ వాతం పై అవగాహణ కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ లోని అపెక్స్ సెంటర్ ఫర్ రుమాటలజీ హాస్పిటల్ లో , డాక్టర్ విఘ్నేష్(వీణ, ఐవీ)రుమాటలాజిస్ట్ మరియు సోషల్ వర్కర్ నాగరాజు(మీఔ)ఆధ్వర్యంలో "లూపస్" వ్యాధి వచ్చిన వారికీ ఎదురయ్యే వివిధ రకాల సమస్యల నుండి రక్షించుకోవడం కోసం అవగాహనా కల్పించరు. లుపాస్ వ్యాధి పైనే కాకుండ అన్ని రకాల కీళ్ళవాతం కీళ్ళ వాతం వున్నవారికి ఎదురయ్యే ఇతర సమస్యలు రుమాటలజీ పై అపోహలు నిజాలు, శరీరక వ్యాయామం,సూర్య రష్మీ నుండి రక్షణ,ఆకలి తగ్గడం,అజిర్ణం,జుట్టురాలడం, ఆహారల నియమాలను వివరించి చెప్పడం జరిగింది.డాక్టర్ విగ్నేష్ మాట్లాడుతు వ్యాధిని అదుపులో ఉంచుతూ ఆరోగ్యాంగా జీవించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీకు ఎదురయ్యే సమస్య ల పరిష్కారం కోసం ప్రోజెక్టర్ ద్వారా మీకు స్క్రీన్ పై చూపిస్తూ నేను స్టాఫ్ మీకు అర్ధం అయ్యే విదంగా వివరించడం సంతోషంగా ఉందని ఇప్పుడే కాకుండా మీకెప్పుడు సమస్యలు ఎదురైనా సలహాల కోసం నేను సోషల్ వర్కర్, ఫిజియో తెరఫీస్ట్ అందుబాటులో ఉండి సలహాలు ఇచ్చి పరిష్కరిస్తమని చెప్పరు .కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది, యాజమాన్యం కార్తీక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో గుడ్డ సంచుల పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గుడ్డ సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల్లో ప్లాస్టిక్ వల్ల కలుగుతున్న పర్యావరణ కాలుష్యంపై అవగాహన పెంపొందించేందుకు గుడ్డతో తయారుచేసిన సంచులను పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం భూమి, జల వనరులు, జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన గుడ్డ సంచులను వినియోగంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీలత, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని గుడ్డ సంచుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.



# వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత ఆధ్వర్యంలో. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీషీటర్లందరికీ వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత చే స్పెషల్ కౌన్సిలింగ్ .వరంగల్ మిల్స్ కాలనీ పరిధి అంతా కూడా శాంతియుతంగా ఉండాలని రౌడీ షీటర్లను హెచ్చరించడం జరిగింది.రౌడీ షీటర్లే కాకుండా ఎవరైనా సరే ఇక నుండి తగాదాల్లో, ఇతర గొడవల్లో తలదూరిస్తే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ లో వరంగల్ ఇంచార్జ్/ హనుమకొండ ఏసిపి నర్సింహా రావు , మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్ , ఎస్ఐలు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.

## నగరంలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణ నేపథ్యంలో నిర్ణయం.

### జిల్లా కలెక్టర్ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జిడబ్లుఎంసి ప్రధాన కార్యాలయం లో నేడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి నేడుఒక ప్రకటనలో తెలిపారు.ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరుపై అవగాహన కల్పించేందుకు జీడబ్ల్యూఎంసీ పరిధిలోని హనుమకొండ, వరంగల్ నగర ప్రాంతాల్లో సోమవారం మాక్ ఎక్సర్సైజ్ (మాక్ డ్రిల్) నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. నగర్ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

## నక్కలగుట్ట, కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన.

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు సూచించారు.ఆదివారం కలెక్టర్ ఖాజీపేట పరిధిలోని నక్కలగుట్ట, వరంగల్‌లోని కాశిబుగ్గ జీడబ్ల్యూఎంసీ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి జనగణన వివరాల సేకరణ పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో నమోదవుతున్న వివరాలు, డేటా ఎంట్రీ పురోగతి, సిబ్బంది పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.ఉప కమిషనర్లు డీసీ బీర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి ఆర్ ఓ లు, ఆర్ ఐలు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్.

**నీలగిరి వార్త మే17గూడూరు ప్రతినిధి**

పేదవారు నివసించే ప్రాంతంలో అందరికీ అందుబాటులో పెద్ద మసీదు వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ను ప్రారంభించడం సంతోషంగా ఉందని పెండింగులో ఉన్న అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు, గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వద్ద ఒక కోటి 27 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సైకిల్ తొక్కుతూ హెల్త్ సెంటర్ కు విచ్చేశారు పూజల నిర్వహించి హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు వైద్య పరికరాలు గదులను పరిశీలించారు డాక్టర్లకు పలు సూచనలు తెలియజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో మలేరియా కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం నిరుపయోగంగా మిగిలిపోయిందని గత వైసీపీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి వదిలేసారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదవారిని నివసిస్తున్నారని వారికి హెల్త్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు డాక్టర్లు సిబ్బంది సక్రమంగా వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు కిరణ్ కుమార్ ,ముని గిరీష్ ,అల్లి భాష ,భాస్కర్ రెడ్డి, చెంచురామయ్య, రహీం, శ్రీనివాసులు, మట్టం శ్రావణి, లీలావతి, భారతి, కల్పన,వైఎస్సార్, ప్రణీత్ యాదవ్, ఓం ప్రకాష్ ,చరణ్, చంద్రనిల్, తదితరులు పాల్గొన్నారు.





# ఆపదలో ఉన్నాను ఆదుకోండి







**ప్రాణం పోయేటట్టు ఉంది**

**మానవీయతను చాటుకోండి**

**బెనిఫిట్స్ కోసం చెకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నాం**

**బాధ్యతను మరువకండి**

**ముఖ్యమంత్రి గారు మీ బిడ్డలం గాలికి వదిలేయకండి**

**ప్రాణాపాయ స్థితిలో రిటైర్డ్ హెచ్ఎం చెరుకుపల్లి ఆవేదన**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 17:**

ఆపదలో ఉన్నాను ఆదుకోండి ప్రాణం పోయేటట్టుంది మానవీయతను చాటండి క్యాన్సర్ వ్యాధి వెంటాడుతుంది చల్లని చేయూత కోసం ఎదురుచూస్తున్నాను, పదవి విరమణ పొంది సంవత్సరం దాటింది ప్రభుత్వం నుండి రావలసిన బెనిఫిట్స్ కోసం చెకోర పక్షుల్ల ఎదురుచూస్తున్నాను ముఖ్యమంత్రి గారు మేము మీ బిడ్డలం ఇకనైనా ఆదుకోండి ఆపద నుండి గట్టెక్కించండి అని వేడుకుంటూ ఓ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు

. ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ సంవత్సరం క్రితం పదవి విరమణ పొందిన హెచ్ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జడ్పీ జిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ సంవత్సర కాలం క్రితం రిటైర్మెంట్ అయ్యానని, రిటైర్మెంట్ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక రకాల బెనిఫిట్స్ డబ్బులు దాదాపు 60 లక్షలు రావాల్సి ఉందని, నేటికీ కూడా డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగోలేదని, గుండెకు రక్తప్రసరణ సక్రమంగా లేక రెండు స్టంట్ లు వేశారని, ఇవి కాక ఫ్యాంక్రియా , క్యాన్సర్ తోపాటు అనేక వ్యాధులు వ్యాపించినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. తన వద్ద ఉన్న డబ్బుతో చికిత్స కు ఖర్చు చేయడం జరిగిందని, ప్రస్తుతం క్యాన్సర్ కు, ఇతర వ్యాధులకు చికిత్స చేయాలంటే వైద్యులు దాదాపు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపినట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని అనేక ఆసుపత్రులలోను ఖమ్మంలోని పలు ఆసుపత్రులలో చికిత్స కోసం వైద్యులను సంప్రదించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నానని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, డీఈవో ఇతర ఉన్నతాధికారులు స్పందించి తనకు రావాల్సిన బెనిఫిట్స్ డబ్బులను సకాలంలో ఇప్పించి చికిత్సకు కావాల్సిన డబ్బులను అందించి తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకున్నారు. ఈసమావేశంలో ఎం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మాడుపల్లి బాబు, అల్లంకి జయపాల్, ఎం ఈ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు తెల్లపూట జమాలయ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు బాబు, ప్రధాన కార్యదర్శి కోటపింజర రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి మురళి, కోశాధికారి దూరి జయరాజు, ప్రచార కార్యదర్శి తెల్లూరి యాదగిరి, టి జి పి ఓ ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి, ఎం ఈ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోట ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి గ్రామం లో రామకుర్తి బ్రహ్మాజీ, వెంకన్నబాబు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ హాజరైన తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట నీలగిరి వార్త కాకినాడ జిల్లా గండేపల్లి మే 17:**

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వెంకన్నబాబు,రామకుర్తి బ్రహ్మాజీ శ్రీ దుర్గ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఇవాళ ప్రముఖ హాస్పిటల్స్ వైద్య బృందంతో కలిసి మెగా మెడికల్ క్యాంపు, బ్లడ్ క్యాంపు, ఐ క్యాంపు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో 14 రకాల వ్యాధులకు వైద్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఎంతో అవసరమని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామకుర్తి బ్రహ్మాజీ మరియు శ్రీ దుర్గ ట్రేడర్స్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది మరియు శ్రీకర హాస్పిటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ దోమ్మా శ్రీను, మాజీ జడ్పీటీసీ గిరిబాబు, రామకుర్తి మూర్తి, జనసేన నాయకులు రాముకూర్తి శివశంకర్, సత్యంశెట్టి వీర గణేష్ ఆత్మ డైరెక్టర్ గణేష్, బత్తుల రమణ,మాదారపు వీరబాబు,రామకుర్తి బ్రదర్స్,గుంటముక్కల చిన్న, కొలమూరు భద్ర తదితరులు పాల్గొన్నారు.






# గ్రామమాలకు తరలండి - క్యాంపెయిన్ కు సిద్ధం కండి.

## విద్య, గ్రామీణ స్థాయి నిర్మాణం, జెండా ఆవిష్కరణలకు సిద్ధంకండి.

### జూలై 7,న 32, వ వీ్రూా, ఆవిర్భావ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించుకుందాం.

**జగిత్యాల జిల్లా మే 17 )నీలగిరి వార్త**

స్థానిక జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘ భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, మరియు అన్ని అనుబంధ విభాగాల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హాజరై గంగారం మాదిగ మాట్లాడుతూ "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "గో టూ విలేజ్" కార్యక్రమన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరూ పని చేయడానికి సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ మన ప్రజల్లో నిరక్షరాస్యులే ఎక్కువ మంది ఉన్నారని చిన్న చిన్న ఇబ్బందులు మన వారికే ఎక్కువ ఎదురవు తుంటాయని అందులో మన వారు ఎక్కువ మంది పేదలే గనక ఆర్థిక ఇబ్బందులు మనవారిని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తాయని అన్నారు. ఈ పరిస్థితులను అధిగమించి మన పిల్లల చదువు మధ్యలో ఎక్కడా ఆపకుండా చూడాల్సిన బాధ్యత మన మీదనే ఉందని అందుకోసం నిరక్షరాస్యులైన మన తల్లిదండ్రులను అలాగే మన పిల్లలను సమావేశపరిచి వారిని చైతన్యం చేయడం మీద దృష్టి పెట్టాలని వారు అన్నారు. ా.జ, వర్గీకరణ సాధించాం గనుక ఆ ఫలాలు సంపూర్ణంగా విద్య, ఉద్యోగ రంగాలలో మనం మనవారికి అందేలా చేయడం మన ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. అందుకోసం మనకున్న వీ్రూా, మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకత్వం గ్రామాలకు తరలాలని అందుకే "గోటు విలేజ్" కార్యక్రమాన్ని నిర్వహిద్దామని వారు అన్నారు. గ్రామ స్థాయిలో ఉద్యమ నిర్మాణం బలోపేతం చేద్దాం దిమ్మెలు లేని గ్రామాల్లో నూతన దిమ్మెలను నిర్మిద్దాం అలాగే జులై 7, ఎమ్మార్పీఎస్, ఆవిర్భావ దినోత్సవాలని ఘనంగా నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, బొల్లె అనిల్, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, మాట్ల బుచ్చయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు, మండల అధ్యక్షులు బండారి నరేష్, ధోనిపాల శంకర్, చెవులమద్ది రమేష్, మారంపల్లి శంకర్, నారపాక ప్రభాకర్, నరపాక దుబ్బయ్య, రాపెల్లి నవీన్ మోతే సుధాకర్, రాపెల్లి నవీన్, బాపూరపు గంగారం, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## పదవి కాలం ముగిసిన నేనే కార్పొరేటర్ అంటూ తిరుగుతున్న మాజీ, అందుకు సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది : సిందం శ్రీకాంత్

నీలగిరి వార్త మే 17 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)



గత ఫిబ్రవరి 10వ తేదీన జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిపోయింది. అయిన సరే నిబంధనలకు విరుద్ధంగా తనే ఇంకా కార్పొరేటర్ పదవిలో ఉన్నట్టు హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నార్ని శ్రీనివాస్ వ్యవహరి స్తున్నాడని, డివిజన్ ప్రాంతంలో తిరుగుతూ అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టబోతున్నట్టు భూకా యిస్తూ, ఫోటోలకు ఫోజులిస్తూ డివిజన్ ప్రజలని మభ్యపెట్టే ప్రయత్నం చూస్తు న్నాడు అని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ ప్రెస్ మీట్ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ కి మున్సిపల్ అధికారులు కొందరు వత్తాసు పలుకుతూ ఉన్నారని, బాధ్యత కలిగిన కార్పొరేషన్ ఉద్యోగాలు ఇంజనీరింగ్ విభాగం మరియు శానిటేషన్ విభాగం డి.ఈ లు మౌనిక, శంకర్ గణేష్ గార్లు మరియు కొందరు మున్సిపల్ సిబ్బంది అయినా ఆయనతోపాటు పర్యటనలు చేయడం కరెక్ట్ కాదని, ఇది ముమ్మాటికి అధికార దుర్వినియోగం మరియు ప్రోటోకాల్ ఉల్లంఘన అని ఆయన విమర్శించారు. పదవి కాలం ముగిసిపోయిన కార్పొరేటర్ తో తిరుగుతున్న ఆల్విన్ కాలనీ సర్కిల్ మున్సిపల్ ఉద్యోగులు ఏ ప్రోటోకాల్ ప్రకారం పదవి కోల్పోయిన మాజీ కార్పొరేటర్ తో తిరుగుతున్నారో చెప్పాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా మున్సిపల్ సిబ్బంది కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి పద్ధతులు మానుకోవాలని లేకపోతే, ప్రోటోకాల్ ఉల్లంఘన విషయాల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుంది అని ఇలాంటి భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

## నెట్వర్క్ ఆధ్వర్యంలో ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా కార్యక్రమం.

ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్.

నీలగిరి వార్త మే17గూడూరు ప్రతినిధి

గూడూరు షాది మంజిల్ నందు మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ప్రముఖ కోవూరు డాక్టర్ మహబూబ్ బాషా గారిచే గూడూరు పట్టణము మరియు పరిసర ప్రాంతాల పేద ముస్లిం పిల్లలకు 100 మంది కి పైబడి ఉచిత ఖత్న( ఒడుగులు) చేయించడమైనది. నెట్వర్క్ అధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెట్వర్క్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గత 17 సంవత్సరముల నుండి పేద ముస్లిం పిల్లలకు ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇస్లాంలో ప్రతి ముస్లిం పిల్లవానికి ఖత్న చేయించుట నిర్దేశించబడిందని తెలిపారు. పట్టణ ముస్లిం ప్రముఖులు సంఘటితంగా ముస్లిం పేద పిల్లల ఉన్నత విద్యకై పాటుపడాలని కోరారు. ఒడుగులు చేసుకున్న పిల్లలకు లలిత మెడికల్స్ యూసుఫ్ హుస్సేన్ ఉచితంగా మందుల ను అందజేశారు.ముఖ్య సలహాదారు అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ నెట్వర్క్ ద్వారా పేద ముస్లింలకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, అల్లి హుస్సేన్, అన్వర్, వీజూా రవూఫు, షేక్ రఫీ, నాజర్, నజీమ్, షఫీ మౌలానా, జానీ భాష, గోల్డెన్ గౌస్, అహ్మద్ భాషా, ఓడూరు నాజర్, సానా వాజ్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం డాక్టర్ మహబూబ్ బాషా గారిని ముస్లింలు ఘనంగా సత్కరించారు.





## సంస్థాగత ప్రతిభకు గుర్తింపు రాష్ట్ర,జాతీయ స్థాయి విద్యార్థులకు ప్రోత్సాహాలు

నీలగిరి వార్త చండూరు మండలం మే 17

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న విద్యాసంస్థలు అకాడమిక్ ప్రతిభతో పాటు క్రీడా ప్రతిభను కూడా సమానంగా ప్రోత్సహిస్తున్నాయి.ఈ నేపథ్యంలో "ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అండ్ రికగ్నిషన్" కార్యక్రమం నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థి క్రీడాకారులకు ప్రత్యేకంగా సన్మానం ప్రోత్సహించడం,క్రీడా రంగంలో విజయాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి వారి కృషిని అభినందించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చండూరు మండలం బోడంగిపర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి . గంగాధర్ హాజరు కావడం జరిగింది. ఆయన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని కలిగించి, భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఒక కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అధ్యాపకులు బాల సైదులు, పద్మజా,జ్యోతి,సునీత, సంధ్య,ప్రమీల,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు రాజు శెట్టి కురుమ ఆధ్వర్యంలో రవికుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్

నీలగిరి వార్తం మే 17

రవికుమార్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, బీజేపీ సీనియర్ నాయకుడు రాజు శెట్టి కురుమ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప సెంటర్లో ఉచిత ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి స్థానిక పేద ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. దాదాపు 121 మంది పేద ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్లజోడులు అందజేయగా, మరో 201 మంది ప్రజలకు వారి ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజు శెట్టి కురుమ మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను ఆర్భాటంగా కాకుండా పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం సమాజానికి మంచి సందేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ, సూర్ణ శ్రీశైలం, కౌసల్య, ఈరు సిద్దు, ఈ యెల్లేష్, నిలకంఠం రెడ్డి, మల్లేశం, కళ్యాణ్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొని శ్రీ రవికుమార్ యాదవ్ గారి జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా జరుపుకున్నారు.



## అంగరంగ వైభవంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త మే 17 శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)

కాషాయ దళపతి కల్మషం లేని వ్యక్తి ప్రజల మంచి కోరే మానవత వాది ప్రతిక్షణం ప్రజల కోసం తపించే జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం నిరంతరం తపించే యువ నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మసీదు బండ బిజెపి ఆఫీసు నందు ఆదివారం గ్రాండ్ గా బర్త్ డే సెలబ్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగులు మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ మియాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి బిజెపి సీనియర్ నాయకులు బావురి చోటా రామ్ బిజెపి యువ మోర్చా నాయకులు సిరిపాటి దుర్గాప్రసాద్ చల్లా నవీన్ పత్తి శివమణి బావురి ప్రేమారాం బావురి సురేష్ కుమార్, సంఘ సేవకులు వై. వి రమణ తది తరులు పాల్గొన్నారు.




## ఎం.ఎల్.ఏ జిఎంఆర్ కృషి తో, పోతుగుట్ట తండాలో నీటి సమస్యకై బోరు మంజూరు

ఎం.ఎల్.ఏ కు అభినందనలు తెలిపిన తాండ వాసులు

నీలగిరి వార్త మే 17.బూతుపూర్.

బూతుపూర్ మండలం, హస్నాపూర్ గ్రామ పంచాయితీ, పోతు గుట్ట తాండ లో నీటి సమస్య తీవ్రంగా ఎదురకొంటున్న తాండ ప్రజలు. ఇట్టి విషయం పై, స్థానిక ఎం.ఎల్.ఏ జి.మధుసూదన్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంజీవ రెడ్డి గారి ఆధ్వర్యంలో, ఎం.ఎల్.ఏ గార్కి వివరించగా, స్పందించినా ఎం.ఎల్.ఏ గారు, సునీత.రవి నాయక్ గారి కృషితో, హస్నాపూర్ గ్రామ పంచాయతీ పోతు గుట్ట తాండ లో వెంటనే ఎం.ఎల్.ఏ. స్పందించి, జిల్లా కలెక్టర్ గార్కి విషయం వివరించగ, ప్రత్యేక స్పెషల్ నిధులతో రూ, 3:50 లక్షలను, మంజూరు చెయ్యడంతో, పోతు గట్టు తాండను అభివృద్ధి దిశలో ఉంచుతూ, నీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపుతూ, బోర్, మోటర్ ను బిగించి పైపు లైన్ వేసి, ట్యాంకి స్పెషల్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, భూమి వాలు ఇబ్బందులు పెట్టినప్పటికీ, సునీత.రవి నాయక్ అన్ని తానై మొదటి నుండి ఈ సమస్యను తీర్చాడం జరిగింది. పోతుగుట్ట తాండ లో నేటి సమస్యను తెలిపేందుకు తాండవాసము ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ గార్కి, మండల నాయకులకు, స్థానిక సర్పంచి, మరియు సునీత.రవినాయక్ గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచి సంజీవరెడ్డి, సాయి వెంకట్ రెడ్డి, ఏఈ. ఉమేర్, పంచాయతీ సెక్రెటరీ అర్చన, తాండ పెద్దలు గంగారం నాయక్, హనుమంతు, రవి, మేస్త్రి రాములు, ఎం చందర్ మరియు గ్రామ పెద్దలు పాండు, బాలు, శంకర్, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.



## భగవంతుడి ఆశీస్సులు రవికుమార్ యాదవ్ పై ఉండాలని ప్రత్యేక పూజలు..

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కి జన్మదిన శుభాకాంక్షలు

నీలగిరి వార్త మే 17 శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే, ఇంచార్జీ రవికుమార్ యాదవ్ పై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆకాంక్షిస్తూ రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మసీద్ బండ లోని బీజేపీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహ బూబ్ పేట్ డివిజన్ నలుగురు వేదపండితులు సన్నాయి మేళాల తో వేడుక గా వెళ్ళి ప్రత్యేక ఆశీర్వాద పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ముందు ముందు మరెన్నో ఉన్నత పశువులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాజే రావు శ్రీను, రెడ్డమ్మ,, రాము, డివిజన్ సీనియర్ నాయకులు, మారబోయిన రవి కుమార్ యాదవ్ అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా మారబోయిన రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్

నీలగిరి వార్త 17 శేరి లింగంపల్లి ప్రతినిధ(అశోక్)

శేరిలింగంపల్లి బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మారబోయిన రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు అఖిలభారత యాదవ మహాసభ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ మున్ముందు ఉన్నత పదవులు రావాలని రాజకీయంగా గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, తన తండ్రి బాటలో నడవాలని కోరారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల సంఘాల రాష్ట్ర సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, మారబోయిన సదానంద్ యాదవ్, బిసి కులాల రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరపురము హరికృష్ణ చారి సంగారెడ్డి జిల్లా జాతీయ బీసీ యువజన విభాగం అధ్యక్షులు పి. గణేష్ యాదవ్ గారు. ఆర్ సి పురం మండల్ యాదవ్ మహాసభ అధ్యక్షులు లకుడారం మల్లేష్ యాదవ్ గారు. తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ గారు టిఆర్ఎస్. పి. కుమార్ యాదవ్ గారు పి .శ్రీనివాస్ యాదవ్ గారు. పి రాజు యాదవ్ గారు. భాషా యాదవ్. ఉమామహేష్ యాదవ్,అనిల్ రెడ్డి. మరియు మారబోయిన కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.



